క్లుప్తంగా

పొలాల పరిశీలన



పంటలను పరిశీలిస్తున్న ఏడీఏ వసంత సుగుణ

చేగుంట(తూప్రాన్): నార్సింగి మండలంలోని పలు గ్రామాల్లో వ్యవసాయ అధికారులు పంట పొలాలను సందర్శించారు. జప్తి శివునూర్ గ్రామంలో ఏడీఏ వసంతసుగుణ పొలాలను పరిశీలించి, రైతులకు సూచనలు చేశారు. రసాయన ఎరువుల వాడకం తగ్గించి, భూసారం పెంచుకునే అంశాలను రైతులకు తెలిపారు. వ్యవసాయ అధికారి యాదగిరి సంకాపూర్ గ్రామంలోని వరి పంటలను పరిశీలించారు. కార్యక్రమంలో ఏఈఓ దివ్య, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

'కంటివెలుగు'ను సద్వినియోగం చేసుకోవాలి

చిలప్‌చెడ్(నర్సాపూర్): కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ కృష్ణమోహన్, సర్పంచ్ గోపాల్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని చిట్కుల్ గ్రామంలో కొనసాగుతున్న కంటివెలుగు కార్యక్రమాన్ని ఎంపీడీఓ కృష్ణమోహన్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి తిరుపతి, వైద్య ఆరోగ్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

చేగుంట(తూప్రాన్): నార్సింగి మండలం పెద్దతండాలో మంగళవారం కంటి వెలుగు శిబిరాన్ని ఎంపీపీ సబిత ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ చత్రియా, నాయకులు లింగారెడ్డి, బిక్యా తదితరులు పాల్గొన్నారు.

సామూహిక కుంకుమార్చన



కుంకుమార్చన చేస్తున్న మహిళలు

చేగుంట(తూప్రాన్): మండల కేంద్రమైన చేగుంటలోని కన్యకా పరమేశ్వరీ ఆలయంలో మంగళవారం మహిళలు సామూహిక కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు. కన్యకా పరమేశ్వరీ దేవి ఆత్మార్పణ రోజును పురస్కరించుకొని అమ్మవారికి ప్రత్యేక పూజలతో పాటు సామూహిక కుంకుమార్చన చేశారు. ఈ కార్యక్రమంలో వైశ్య సంఘం నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

ముళ్లపొదల తొలగింపు

నర్సాపూర్: నర్సాపూర్‌లోని పురాతన శివాలయం ఎదుట పెరిగిన ముళ్ల పొదలను శివదీక్ష తీసుకున్న స్వాములు సోమవారం తొలగించారు. నర్సాపూర్‌కు చెందిన శివ స్వాములు మహేంద్ర, రాజు, లక్ష్మణ్, శివ, సునీల్, దిలీప్, సాయి, వంశీ, బన్ని తదితరులు పురాతన శివాలయాన్ని బాగు చేయాలని నిర్ణయించారు. అందులో భాగంగా సోమవారం ఆలయం లోపల చెత్త చెదారాన్ని శుభ్రం చేశారు. అనంతరం ఆలయం ఆవరణలో పెరగిన ముళ్ల పొదలను తొలగించే పనులు చేపట్టి, ఆవరణను చదును చేయించారు. ఆలయంలో పూజా కార్యక్రమాలు కొనసాగించేందుకు తమ వంతు కృషి చేస్తామని శివదీక్ష స్వాములు తెలిపారు.

చెరువు, కుంటలను సంరక్షించుకోవాలి

మనోహరాబాద్(తూప్రాన్): చెరువును, కుంటలను సంరక్షించుకోవాలని సర్పంచ్ అర్జున్ పేర్కొన్నారు. మంగళవారం హైదరాబాద్‌కు చెందిన సైగల్ ట్రస్ట్ సంస్థ(ఎన్‌జీఓ) సహకారంతో గ్రామ ఊర చెరువుకు, చెరువు శిఖంకు చుట్టు వాకింగ్ ట్రాక్ చేయడానికి, కట్టకు మరమ్మతు పనులను సర్పంచ్ ప్రారంభించారు. ఇలాంటి సంస్థలు మారుమూల గ్రామాల అభివృద్ధికి పాటుపడటం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షుడు పిట్ల కృష్ణ, శివకుమార్, సాయి, కార్యదర్శి నాగరాజు, ట్రస్ట్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత దంత వైద్య శిబిరం



శిబిరంలో పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

తూప్రాన్: పట్టణ కేంద్రంలో హెల్ప్ ఏజ్ ఇండియా స్వచ్ఛంద సంస్థ వారి ఆధ్వర్యంలో మైండ్ ట్రీ సాఫ్ట్‌వేర్ కంపెనీ ఆర్థిక సహకారంతో ఉచిత దంత వైద్య శిబిరాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వృద్ధులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. వారికి ఈ శిబిరంలో దంతాలను పెట్టించుకోవటం, బలహీనంగా ఉన్న దంతాలను తొలగించుకున్నారు. ఈ సంస్థ ద్వారా మండలంలోని గ్రామాలను సందర్శిస్తూ ప్రతీవారం వృద్ధులకు బీపీ, షుగర్ చెక్ చేసి, మందులు ఇస్తున్నామని సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఈ కంపెనీ స్ఫూర్తితో మరికొన్ని కంపెనీలు బాధ్యతగా సమాజసేవ కోసం ముందుకు రావాలని తూప్రాన్ ప్రొటెక్షన్ ఆఫీసర్ మహేష్ కోరారు. కార్యక్రమంలో దంత వైద్యులు అజయ్, గౌస్, హెల్ప్ ఏజ్ సంస్థ సోషల్ ప్రొటెక్షన్ ఆఫీసర్ మహేష్, ఫార్మసిస్ట్ రమేశ్, పాల్ తదితరులు పాల్గొన్నారు.

మరమ్మతులకే మొగ్గు

- శిథిలావస్థలో రంగంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం
- అవస్థలు పడుతున్న జనం
- నిధులు మంజూరైనా.. నూతన భవనం నిర్మించని వైనం



రంగంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (ఇన్‌సెట్‌లో లోపలి భాగం శిథిలమైన దృశ్యం)

కొల్చారం(నర్సాపూర్): ఎనిమిది గ్రామాల ప్రజలకు ఆరోగ్య సేవలు అందించేందుకు మండలంలోని రంగంపేట గ్రామంలో 2001 పక్కా భవనాన్ని నిర్మించి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించారు. ప్రజారోగ్యానికి అవసరమైన అన్ని రకాల వైద్య సేవలను ఆస్పత్రిలో అందేలా చర్యలు తీసుకున్నారు. గత ఐదేళ్ల నుంచి భవనం పరిస్థితి వైద్య సేవలకు ఏ రకంగానూ అనుకూలంగా లేకుండా పూర్తి శిథిలావస్థకు చేరుకుంది. ఎక్కడికక్కడ పెచ్చలూడి పడడం, వైద్య సేవలు అందించే సిబ్బందితో పాటు ఆస్పత్రికి వచ్చే రోగులు భయంతో చికిత్స చేయించుకుంటున్నారు. నూతన భవన నిర్మాణం చేపట్టాల్సి ఉన్న మరోసారి ప్రభుత్వం మరమ్మతులకు మొగ్గు చూపడంతో సర్వత్ర విమర్శలు వెలువెత్తుతున్నాయి.

అధ్వానంగా ఆస్పత్రి

రంగంపేట పీహెచ్‌సీకి ప్రతినిత్యం సరాసరి 150కి పైగానే రోగులు వివిధ రకాల వైద్య సేవల కోసం వస్తుంటారు.

- ఆస్పత్రి ప్రారంభంలో ఇక్కడ కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు సైతం చేశారు. 24 గంటల పాటు వైద్య సేవలు అందిస్తూ వచ్చింది.
- 12 ఏళ్ల నుంచి శస్త్ర చికిత్సలు చేసే వైద్యుడు లేకపోవడం ఆపరేషన్ థియేటర్ కాస్త మూలన పడడం పరికరాలు దెబ్బతినిపోయాయి.
- ఆస్పత్రి నిర్మాణ సమయంలో నాణ్యతతో కూడిన పనులు చేయకపోవడంతో ఆస్పత్రి దయనీయ పరిస్థితితో ఉంది.
- ప్రస్తుతం ఆస్పత్రి ఎక్కడికక్కడ పెచ్చలూడి పడుతుండడం, వర్షాకాలం వచ్చిందంటే స్లాబ్‌పై నుంచి నీటి దారాలు ప్రతీ గదిలోను ధారగా పడటంతో విలువైన మందులను కూడా భద్రపరిచేందుకు వీలు లేని పరిస్థితి ఇక్కడ నెలకొంది.
- ఆస్పత్రిలో కాన్పులు చేయాల్సి ఉన్న పై నుంచి పెచ్చలూడి పడతాయన్న భయంతో మెదక్, జోగిపేట ప్రభుత్వ ఆస్పత్రులకు కాన్పుల కోసం మహిళలు వెళ్తున్నారు.

శాశ్వత పరిష్కారం దక్కేనా ?

ఇప్పటికే భవనానికి పలుమార్లు మరమ్మతులు చేపట్టినా.. భవనం దుస్థితి ఏ మాత్రం మారలేదు.

- ఆస్పత్రి మరమ్మతుల కోసం ప్రస్తుతం నేషనల్ హెల్త్ మిషన్ ద్వారా రూ.22 లక్షలు కేటాయించినా.. భవన ఎంత కాలం నిలుస్తుందన్నది ప్రజలు ప్రశ్నిస్తున్నారు.
- నూతన భవన నిర్మాణం చేపడితేనే శాశ్వత పరిష్కారం లభిస్తుందని, గతంలో ఆస్పత్రిని సందర్శించిన జిల్లా వైద్య, ఇంజనీరింగ్ అధికారులు చెప్పిన వాస్తవం.

మరమ్మతులు చేస్తే ఏం లాభం



ఆస్పత్రి భవనానికి మరమ్మతులు చేస్తే ఏం లాభం ఉండదు. ప్రభుత్వం మరిన్ని నిధులు కేటాయించి, నూతన భవన నిర్మాణానికి చర్యలు తీసుకోవాలి.

– గంగారాం, సామాజిక కార్యకర్త, రంగంపేట

మంత్రి దృష్టికి తీసుకెళ్లాం



జిల్లా స్థాయి జెడ్పీ స్థాయి సమావేశాల్లో ఆస్పత్రి రిపేర్ కోసం కాకుండా నూతన భవన నిర్మాణం చేపట్టాలని ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు దృష్టికి తీసుకెళ్లాం.

– మంజుల, ఎంపీపీ, కొల్చారం

బాలికల ఆత్మరక్షణకు కరాటే తప్పనిసరి

ఘనంగా జాతీయ బాలికల దినోత్సవం



తూప్రాన్: కరాటే శిక్షణలో విద్యార్థినులు



చిలప్‌చెడ్(నర్సాపూర్): విద్యార్థులతో మాట్లాడుతున్న ఉపాధ్యాయులు



మనోహరాబాద్(తూప్రాన్): ప్లకార్డులను చూపుతున్న బాలికలు

తూప్రాన్: బాలికలు ఆత్మరక్షణ కోసం కరాటే తప్పనిసరి అని ఎంఈఓ యాదగిరి అన్నారు. మండలంలోని వెంకటాయిపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల మంగళవారం జాతీయ బాలిక దినోత్సవం పురస్కరించుకొని ప్రభుత్వం ప్రతీ పాఠశాలలోని బాలికలకు ఆత్మ రక్షణ దిశగా ఉచిత కరాటే శిక్షణ ఇవ్వటానికి నిర్ణయించుకొని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెంకటాయపల్లిలో ప్రారంభించిదన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి యాదగిరి, కోఆర్డినేటర్ భిక్షపతి, హెచ్‌ఎం డా. శారద, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శివ్వంపేట(నర్సాపూర్): మండలంలోని కేజీబీవీ పాఠశాలలో జాతీయ బాలిక దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలకు నర్సాపూర్ సీడీపీఓ హేమభార్గవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో శివ్వంపేట మండల సూపర్‌వైజర్ సంతోషి, వసుమతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వెల్దుర్తి(తూప్రాన్): ఆత్మరక్షణకు కరాటే ఎంతగానో దోహదపడుతుందని ఎంఈఓ యాదగిరి అన్నారు. జాతీయ బాలికా దినోత్సవాన్ని పురస్కరించుకొని 'రాణి లక్ష్మీబాయి ఆత్మరక్ష శిక్షణ స్వీయ రక్షణ' కార్యక్రమాన్ని వెల్దుర్తి ఉన్నత పాఠశాల ఆవరణలో ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో పీడీ ప్రతాప్‌సింగ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మనోహరాబాద్(తూప్రాన్): బాలికలకు అందరం అండగా ఉండాలని, వారిని రక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపైన ఉన్నదని హెచ్‌ఎం వెంకటస్వామి అన్నారు. మండల కేంద్రం మనోహరాబాద్ ఉన్నత పాఠశాలలో జాతీయ బాలికల దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా బాలికలు ప్లకార్డులతో తమకు రక్షణ కల్పించాలని, పలు విషయాల స్లోగన్‌లతో ప్లకార్డులను ప్రదర్శించారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న బాలికలకు ఉచితంగా కరాటే శిక్షణ ఇస్తానని కరాటే గ్రాండ్ మాస్టర్ సాయికుమార్ హెచ్‌ఎంకు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉన్నారు.

చిలప్‌చెడ్(నర్సాపూర్): బాలికలు ఎలాంటి సమస్యలు ఎదురైనా.. ధైర్యంగా ముందుకు సాగాలని కేజీబీవీ ఇన్‌చార్జ్ ప్రత్యేక అధికారి ఉమా మహేశ్వరీ అన్నారు. మండలంలోని చిట్కుల్ శివారులోని కేజీబీవీలో జాతీయ బాలికల దినోత్సవాన్ని నిర్వహించారు. బాలికలపై జరుగుతున్న అగయిత్యాలను గోప్యంగా ఉంచకుండా, వెలుగులోకి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శిరీష, శారద, పద్మలత, పాల్గొన్నారు.



రైతులకు అవగాహన కల్పిస్తున్న కృషి విజ్ఞాన శాస్త్రవేత్తలు

చీడపీడలు సోకకుండా జాగ్రత్తలు పాటించాలి

మెదక్ రూరల్: పంటలకు చీడపీడలు సోకకుండా రైతులు జాగ్రత్తలు పాటించాలని కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు రవికుమార్, ప్రతాప్‌రెడ్డి, భార్గవి రైతులకు సూచించారు. మంగళవారం హవేలిఘనపూర్ మండలంలోని బూరుగుపల్లి రైతు వేదికలో యాసంగిలో వరి సాగుపై రైతులకు పలు సలహాలు, సూచనలిస్తూ అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిణి నాగమాధురి, ఏఈఓ స్వాతి, రైతులు సాయిలు, పోచయ్య, కిషన్ తదితరులు ఉన్నారు.

పోషకాహారంపై అవగాహన

కౌడిపల్లి(నర్సాపూర్): పోషకాహార లోపంతో ఉన్న పిల్లలకు అదనపు పోషకాహారం అందించాలని ఐసీడీఎస్ మండల సూపర్‌వైజర్ శశికళ తెలిపారు. మంగళవారం కౌడిపల్లిలో సెక్టార్ పరిధిలోని అంగన్‌వాడీ టీచర్లకు ఐఎల్‌ఏ (ఇంక్రిమెంటల్ లెర్నింగ్ అప్రోచ్)పై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ఇప్పటికే గర్భిణులు, బాలింతలు, చిన్న పిల్లలకు పౌష్టికాహారం అందజేస్తున్నామని తెలిపారు. వయసుకు తగ్గ ఎత్తు, బరువు లేని పిల్లలకు అదనపు పోషకాహారం ఇవ్వాలని తెలిపారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ మైనార్టీ కార్పొరేషన్ ఇంటర్వ్యూ

నిజాంపేట(మెదక్): మండల పరిధిలోని పలు గ్రామాలకు చెందిన మైనార్టీ కార్పొరేషన్‌కు సంబంధించిన యువకులకు ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు ఇన్‌చార్జ్ ఎంపీడీఓ రాజేందర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఉదయం 11.30నిమిషాలకు మైనార్టీ కార్పొరేషన్ దరఖాస్తు చేసుకున్న యువకులు వారి సరైన పత్రాలను తీసుకొని ఇంటర్వ్యూకు హాజరు కావాలని చెప్పారు.

◆ ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించాలి

చేగుంట(తూప్రాన్): భాషపండితులు, పీఈటీలకు పదోన్నతులు కల్పించాలని తపస్ ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉపాధ్యాయ బదిలీ ప్రక్రియలో భాష పండితులు పీఈటీలకు పదోన్నతులు కల్పించడంతో పాటు 317జీఓతో స్థానికత కోల్పోయిన ఉపాధ్యాయులకు ప్రమోషన్‌లు కల్పించి, సొంత జిల్లాలకు పంపి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. 2023 పీఆర్సీ కమిటీని వెంటనే ఏర్పాటు చేయాలని డీఏతో పాటు బకాయిలను చెల్లించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో పారిశుద్య కార్మికులను ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో తపస్ ఉపాధ్యాయ సంఘం మండల అధ్యక్షులు వెంకటేశ్, మల్లేశ్, ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

◆ గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలి

చేగుంట(తూప్రాన్): గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని చిన్నశివునూర్ సర్పంచ్ అశోక్ అన్నారు. గ్రామంలో మంగళవారం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. పాఠశాలలో విద్యార్థినుల కోసం మరుగుదొడ్లు నిర్మించాలని సర్పంచ్ దృష్టికి తీసుకొచ్చారు. అధికారులతో మాట్లాడి మరుగుదొడ్ల నిర్మాణం కోసం కృషి చేస్తానని సర్పంచ్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ స్వామి, పంచాయతీ కార్యదర్శి ఎల్లం మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

◆ బాలకార్మికులతో పని చేయిస్తే కఠిన చర్యలు

మనోహరాబాద్(తూప్రాన్): పరిశ్రమలలో బాల కార్మికులతో పని చేయిస్తే వారిపై కఠిన చర్యలు తప్పవని అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ తుమ్మరాజు, తూప్రాన్ ఎస్‌ఐ- 2 యాదగిరిరెడ్డి అన్నారు. మంగళవారం ఆపరేషన్ స్మైల్‌లో భాగంగా మండలంలోని ముప్పిరెడ్డిపల్లి పరిశ్రమల వాడలో పలు పరిశ్రమల్లో బాలకార్మికుల కోసం తనిఖీ నిర్వహించారు. ఇంట్రా ఇండ్రస్ట్రీ టెక్నాలజీలో పని చేస్తున్న ఇద్దరు బాలకార్మికులను గుర్తించినట్లు తెలిపారు. ఈ మేరకు పరిశ్రమ యజమానిపై కేసు నమోదు చేశామని చెప్పారు.

◆ సన్మానం

చిన్నశంకరంపేట(మెదక్): చిన్నశంకరంపేట ఎంపీడీఓగా నియామకమైన ప్రవీణ్‌కుమార్‌ను వైస్ ఎంపీపీ సత్యనారాయణగౌడ్, ఎంపీటీసీలు కలిసి సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు శివకుమార్, ప్రసాద్‌గౌడ్, అంజాగౌడ్, పీఏసీఎస్ మాజీ చైర్మన్ గోపాల్‌రెడ్డి, ఎంపీఓ గిరిధర్‌రెడ్డి ఉన్నారు.

◆ అస్తవ్యస్తంగా పనులు

శివ్వంపేట(నర్సాపూర్): మండలంలోని చిన్న గొట్టిముక్ల గ్రామంలో అస్తవ్యస్తంగా పనులు చేపడుతున్నారని సమత సైనిక్ దళ్ నర్సాపూర్ నియోజకవర్గ కన్వీనర్ గుమ్మడి ఎల్లయ్య అన్నారు. తెలంగాణ క్రీడా ప్రాంగాణం పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేయడంపై విద్యార్థులు ఇబ్బందులు పడతారన్నారు. మురికి కాల్వలు శుభ్రం చేయకపోవడంతో దుర్వాసన వస్తుందని, పంచాయతీ నిర్లక్ష్యం వల్లే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ఈ విషయంపై అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్‌కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

◆ క్రీడా పోటీలు

శివ్వంపేట(నర్సాపూర్): రిపబ్లిక్ డే సందర్భంగా మండలం కేంద్రంలోని ప్రభుత్వం ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు క్రీడా పోటీలు మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల మైదానంతో కబడ్డీ, వాలీబాల్, ఖోఖో తదితర పోటీలు నిర్వహించారు. పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఈ నెల 26న జాతీయ జెండా ఆవిష్కరణ అనంతరం విద్యార్థులకు బహుమతులు అందజేస్తామని పీడీ ఆంజనేయులు తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

◆ ఆర్థికసాయం

చిన్నశంకరంపేట(మెదక్): మండలంలోని మల్లుపల్లి గ్రామంలో ప్రమాదవశాత్తు పూరిళ్లు దగ్ధమై నిరాశ్రయులైన చౌదరిపల్లి నర్సింలు కుటుంబ సభ్యులకు మంగళవారం బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రాజు బియ్యం, దుస్తులు, ఆర్థికసాయం అందించారు. కార్యక్రమంలో మల్లుపల్లి సర్పంచ్ లక్ష్మీశంకరయ్య, మంచాల లక్ష్మణ్, ప్రభాకర్, చంద్రం, మెట్టు గణేశ్, ఇమ్మడి నరేష్, ఏల్లం తదితరులున్నారు.

◆ దోమలతోనే బోదకాలు

చిన్నశంకరంపేట(మెదక్): దోమలు కుట్టడం వల్ల బోదకాలు(ఫైలేరియా) వ్యాధికి గురౌతున్నట్లు జిల్లా అధికారి కుమారస్వామి తెలిపారు. మంగళవారం చిన్నశంకరంపేట పీహెచ్‌సీలో బోదకాలు వ్యాధిగ్రస్తులకు ఫైలేరియా కిట్స్‌ను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఒక్కసారి ఒక రకమైన దోమ కుడితే బోదాకాలు వస్తుందన్నారు. బోదకాలు వచ్చిన వారు వైద్యుల సూచన మేరకు మందులు వాడాలి. కాలును గోరువెచ్చటి నీటితో కడగడం, మెత్తని బట్టతో తూడవడం చేయాలని సూచించారు. కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్, డాక్టర్ సాయిసింధు పాల్గొన్నారు.

పాఠశాలలో మాక్‌పోలింగ్

◆ **మనోహరాబాద్(తూప్రాన్):** మండల కేంద్రం మనోహరాబాద్ ఉన్నత పాఠశాలలో మాక్ పోలింగ్ నిర్వహించి, మంగళవారం విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నామని హెచ్‌ఎం వెంకటస్వామి పేర్కొన్నారు. అలాగే ప్రధాన మంత్రి పదవికి పోటీ నిర్వహించగా జశ్వంత్‌గౌడ్ విజయం సాధించినట్లు హెచ్‌ఎం తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రామాయంపేటలో కొనసాగుతున్న బస్తీబాట

మూడో వార్డులో పర్యటించిన మున్సిపల్ పాలకవర్గం



సమస్యలను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్ జితేందర్‌గౌడ్

రామాయంపేట(మెదక్): మున్సిపాలిటీ పరిధిలో బస్తీబాట కార్యక్రమం కొనసాగుతోంది. ఇందులో భాగంగా మంగళవారం మున్సిపల్ చైర్మన్ జితేందర్‌గౌడ్, వైస్ చైర్మన్ పుట్టి విజయలక్ష్మి, కౌన్సిలర్లు, పలు శాఖల అధికారులు మూడో వార్డులో పర్యటించి, సమస్యలను పరిశీలించగా, వార్డులో నెలకొన్న సమస్యలను ప్రజలు చైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు. భగీరథ తాగునీరు సరఫరా ఎలా అవుతుందని వార్డు వాసులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో సహకార సంఘం చైర్మన్ బాదె చంద్రం, మున్సిపల్ కమిషనర్ యాదగిరి, కౌన్సిలర్లు గజవాడ నాగరాజు, గంగాధర్, సుందర్‌సింగ్, బీఆర్‌ఎస్ నాయకులు యాదగిరి, కొండల్‌రెడ్డి, రాజు, యాదగిరి, శ్యాం, మల్యాల రాజు, మున్సిపల్ మేనేజర్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలి



మాట్లాడుతున్న అఖిలపక్షం ప్రతినిధులు

రామాయంపేట(మెదక్): రామాయంపేటను రెవెన్యూ డివిజన్‌గా మార్చే విషయమై మంత్రి హరీశ్‌రావు, మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి వెంటనే చర్యలు తీసుకోవాలని అఖిలపక్షం ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. ఈమేరకు వారు మంగళవారం మాట్లాడుతూ.. ఈవిషయమై తాము గత నాలుగైదేళ్లగా.. ఉద్యమిస్తున్నామన్నారు. తాజాగా రెండు రోజుల క్రితం ఈ విషయమై మంత్రితో పాటు ఎమ్మెల్యేను కలిసి విన్నవించామన్నారు. ఇది రామాయంపేట పట్టణ వాసుల చిరకాల కోరిక అని, రామాయంపేట, నిజాంపేట, నార్సింగి, చిన్నశంకరంపేట మండలాలతో కలిపి డివిజన్ ఏర్పాటు చేస్తే అందరికీ అనుకూలంగా ఉంటుందని అఖిలపక్షం ప్రతినిధులు పేర్కొన్నారు. మెదక్‌లో నూతనంగా నిర్మిస్తున్న కలెక్టరేట్ భవన ప్రారంభోత్సవానికి రాబోతున్న ముఖ్యమంత్రి అంతకుముందే ప్రకటన చేస్తారని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

ఉపకార వేతనాలు మంజూరు చేయాలి



రాస్తారోకో చేస్తున్న విద్యార్థులు

రామాయంపేట(మెదక్): ప్రభుత్వం అవలంభిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఏబీవీపీ ఆధ్వర్యంలో ఆయా కళాశాలలకు చెందిన విద్యార్థులు మంగళవారం రామాయంపేటలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘం నాయకులు మాట్లాడుతూ.. ఉపకార వేతనాలు మంజూరు కాకపోవడంతో నిరుపేద విద్యార్థులు చదువుకు దూరం అవుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఇకనైనా ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న ఉపకారవేతనాలు మంజూరు చేయకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఎస్‌ఐ రంజిత్ తన సిబ్బందితో కలిసి రాస్తారోకో విరమింపజేశారు. ఆందోళనలో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులతోపాటు స్నేహ కళాశాల విద్యార్థులు, ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

బీసీ వెల్ఫేర్ జిల్లా అధికారిపై చర్యలు తీసుకోవాలి

– ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి సంతోష్



మాట్లాడుతున్న సంతోష్

మెదక్‌జోన్: సర్దన బీసీ హాస్టల్ వార్డెన్‌పై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్‌కు వినతిపత్రం ఇచ్చామని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి సంతోశ్ అన్నారు. ఈ సందర్భంగా మెదక్ జిల్లా కేవల్ కిషన్ భవన్ ఎస్‌ఎఫ్‌ఐ ఆఫీసులో ఆయన మాట్లాడుతూ.. జిల్లా బీసీ వెల్ఫేర్ హాస్టళ్లపై పర్యవేక్షణ లేకపోవడంతో హాస్టల్ వార్డులకు ఇష్టారాజ్యం అయిపోయిందన్నారు. జిల్లాలో ఉన్న హాస్టల్ విద్యార్థులు చాలా సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారని, బీసీ వెల్ఫేర్ అధికారులు మాత్రం తమ పర్సనల్ పనులకే అంకితమై పోతున్నారన్నారు. ప్రత్యేక హాస్టళ్లల్లో భోజన వర్కర్ల పనితీరు బాగుండడం లేదని వాపోయారు. ఇప్పటికైనా ప్రతి ఒక్క జిల్లా వెల్ఫేర్ ప్రతీ హాస్టళ్లను సందర్శించాలని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర మహిళ సభ్యురాలు శ్రావణి, జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్, జిల్లా సహాయ కార్యదర్శి అజయ్, జిల్లా కమిటీ సభ్యులు నవీన్, జగన్ పాల్గొన్నారు.

వైభవంగా ఎల్లమ్మకు బోనాలు



పెద్దశంకరంపేట(మెదక్): బోనాలతో మహిళలు



నర్సాపూర్‌రూరల్: నత్నాయిపల్లిలో..

పెద్దశంకరంపేట(మెదక్): మండల పరిధిలోని ఉత్తులూర్ గ్రామ శివారులోని రేణుకా ఎల్లమ్మ ఆలయ వార్షికోత్సవాలు మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా అమ్మవారికి గ్రామస్తులు పెద్ద ఎత్తున బోనాలు సమర్పించారు. రేణుకా ఎల్లమ్మ ఆలయం వార్షికోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను సర్పంచ్ పార్వతీశంకర్‌గౌడ్ సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీపీ శ్రీనివాస్, బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మురళిపంతులు, వైస్ ఎంపీపీ లక్ష్మీరమేష్, నాయకులు పున్నయ్య, శంకరయ్య, వీరాగౌడ్ తదితరులున్నారు.

నర్సాపూర్‌రూరల్: మండలంలోని నత్నాయిపల్లిలో రేణుకా ఎల్లమ్మ అమ్మవారికి భక్తులు బోనాలు ఊరేగించి, సమర్పించారు. సాయంత్రం నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డితోపాటు ఆయా పార్టీల నాయకులు వేర్వేరుగా దర్శించుకున్నారు.

ఘనంగా భక్త మార్కండేయ జయంతి



నర్సాపూర్: మార్కండేయ చిత్రపటానికి పూజలు చేస్తున్న పద్మశాలీ సంఘం నాయకులు, సభ్యులు



నర్సాపూర్ రూరల్: రెడ్డిపల్లిలో..

నర్సాపూర్: పట్టణ పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం భక్తి శ్రద్ధలతో మార్కండేయ ఋషి పుట్టినరోజు వేడుకలను స్థానిక శివాలయంలో చేశారు. సంఘం నాయకులు కంది ప్రభాకర్‌రావు, వినోద్, పాముల రమేశ్, యాదయ్య, వీరేశ్ తదితరులు శివాలయంలో మార్కెండేయ చిత్రపటం ఏర్పాటు చేసి, నివాళులర్పించారు.

నర్సాపూర్ రూరల్: మండలంలోని రెడ్డిపల్లిలో మార్కండేయ జయంతి వేడుకలను గ్రామ పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. మార్కండేయ చిత్రపటానికి పులమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పద్మశాలీల జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలీ సంఘం గ్రామ అధ్యక్షుడు ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణ, సభ్యులు అర్జున్, స్వామి, షేకయ్య, లక్ష్మణ్, యదయ్య, నాగేందర్, రాములు, నరేందర్, ప్రశాంత్, దశరథ పాల్గొన్నారు.

కౌడిపల్లి(నర్సాపూర్): మండల కేంద్రం కౌడిపల్లిలో మార్కండేయ మహర్షి చిత్రపటానికి నివాళులర్పించిన వారిలో మండల పద్మశాలి సంఘం అధ్యక్షుడు నర్సింలు, నాయకులు డాక్టర్ పురుషోత్తం, పద్మ దుర్గయ్య, సంభారపు తిరుమలేశ్, సగ్గం భీమేశ్, మంత్రి కృష్ణ, ఆంజనేయులు, పోల శేఖర్, లక్ష్మణ్, పి. శ్రీనివాస్, కే. శ్రీనివాస్, సీ. శ్రీనివాస్, శ్యాం కుమార్, వనం రవి, కృష్ణ, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దశంకరంపేట(మెదక్): పేటలోని మార్కండేయ దేవాలయంలో ఎంపీపీ శ్రీనివాస్, పద్మశాలి సంఘం మండల అధ్యక్షుడు కనకరాజు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షుడు మల్లేశం, బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు మురళిపంతులు, ఎంపీటీసీ వీణసుభాష్‌గౌడ్, నాయకులు ఆర్‌ఎన్. సంతోష్, పద్మశాలీ సంఘం బాధ్యులు అనిల్, పడాల రవి, లింగం, రాము, విఠల్, వెంకటేశం, రమేశ్, పెంటయ్య, నాగరాజు తదితరులున్నారు.

చేగుంట(తూప్రాన్): మండల కేంద్రం చేగుంటలోని పద్మశాలి సంఘంలో మార్కండేయ చిత్రపటానికి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రవి, మ్యాకల శ్రీను, నాగరాజు, భూములు, సతీశ్, అశోక్, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

కొల్చారం(నర్సాపూర్): మండలంలోని రంగంపేట గ్రామంలో మార్కండేయ జయంతి వేడుకలను నిర్వహించిన వారిలో డీసీఎంఎస్ వైస్ చైర్మన్ రమేశ్, కుమార్, చేనేత సహకార సంఘం డైరెక్టర్లు హరిదాస్, నారాయణ, పద్మ నాగరాజు, రిటైర్డ్ ఉద్యోగులు గంగారాం, వెంకటేశం, రమేశ్ బాబు, శేఖర్, వీరేశం, దుర్గేష్, కొల్చారంలో అనిల్, నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.